మన్ కీ బాత్ కాదు..ధన్ కీ బాత్

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

చంపాపేట: బీజేపీ ప్రచార ఆర్భాటం కోసమే దేశ ప్రధాని నరేంద్రమోదీ మన్ కీ బాత్ ఎపిసోడ్‌లకు తెరలేపారని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం గడ్డి అన్నారంలోని తన క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మోదీ ‘మన్ కీ బాత్’ పేరుతో ప్రజల మతులు పోగొడుతున్నారన్నారు. మోదీ మన్‌కీ బాత్‌లో తన పీజీ, డిగ్రీలపై ఉన్న సందేహాలతో పాటు రెజ్లింగ్ ఫెడరేషన్‌లో బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషన్ సింగ్‌పై వచ్చిన ఆరోపణలపై స్పందించాలన్నారు. దేశంలో మహిళా రెజ్లర్లపై జరుగుతున్న అకృత్యాలను నిలువరించడంలో విఫలమవుతున్న మోదీ బేటీ పడావో.....బేటీ బచావో అనే నినాదాలు ఇస్తూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. జపాన్ ప్రధానితో పానీ పూరీలు తింటూ ఆదానీకి ఇంకా ఏఏ ప్రాజెక్టులు కట్టబెట్టాలనే విషయంపై చర్చించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మోదీ ఎపిసోడ్‌లు మన్ కీ బాత్ కాదని ‘ధన్ కీ బాత్’లని అభివర్ణించారు. మోదీ విదేశాలకు ఎక్కడికి వెళ్లినా తన ఆత్మీయుడైన ఆదానీకి వ్యాపారాలు కట్టబెట్టేందుకే ప్రయత్నిస్తాడు గానీ, దేశ హితం కోసం కాదన్నారు. దేశంలోని రైతుల వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేసేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారని ఆ మీటర్ల కాంట్రాక్టును కూడా ఆదానీకి అప్పగించేందుకు కుట్రలు పన్నుతున్నాడన్నారు. మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ తన మనసులోని మాట చెప్పటం కాదని ప్రజల మనోగతాన్ని కూడా తెలుసుకోవాల్సిన బాధ్యత ఆయనపై ఉందన్నారు.

బీఆర్‌ఎస్ యువజన అధ్యక్షుడిగా ముద్ద కల్యాణ్ చక్రవర్తి


కల్యాణ్‌కు నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చంపాపేట: ఎల్‌బినగర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడిగా చంపాపేట డివిజన్ యాదగిరినగర్ కాలనీకి చెందిన ముద్దా కల్యాణ్ చక్రవర్తి మరోసారి ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆదివారం చంపాపేటలో జరిగిన ఓ కార్యక్రమంలో నియామకపత్రం అందజేశారు. అనంతరం కల్యాణ్ మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి బాధ్యతాయుతమైన పదవిలో తనను మరోసారి నియమించినందుకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి, పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నల్లా రఘుమారెడ్డి, నరేందర్, జుబేర్, అశ్వాక్, సునీల్, చైతన్య, జగన్, చందు తదితరులు పాల్గొన్నారు.

పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి





ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు

చైతన్యపురి: సమాజానికి తత్వబోధ చేసి మనకు కాలజ్ఞానాన్ని అందించిన మహాపురుషుడు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. దిల్‌సుఖ్‌నగర్ విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గడ్డిఅన్నారం మధురాపురి కాలనీలోని స్వర్ణకార వీధిలో వీరబ్రహ్మేంద్రస్వామి 330వ ఆరాధన మహోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి మూల మంత్రహోమం, పూజా కార్యక్రమాల అనంతరం అన్నదానం, సాయంత్రం ఊరేగింపు నిర్వహించినట్లు సంఘం అధ్యక్షుడు శ్రీరామదాసు రవిచారి, ప్రధాన కార్యదర్శి తుడిమళ్ల లవకుమార్ తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామరంగారెడ్డి, సంఘం గౌరవ అధ్యక్షుడు వేణుగోపాలచారి, మాజీ అధద్యక్షుడు అనంతాచారి, కోశాధికారి రాగి ఫణి వెంకటరమణ, ఉపాధ్యక్షుడు శ్రీరామదాసు వెంకటాచారి, సహాయ కార్యదర్శి చొల్లేటి శ్రీనివాసచారి, బాహోజు రవిచారి, ఆరాధన కమిటి సభ్యులు నరసింహాచారి, శ్రీనివాసచారి, రమేష్, శ్రీనివాసచారి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

లింగోజిగూడ: శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 330వ ఆరాధన మహోత్సవాలను ఆదివారం నాగోలు డివిజన్ జైపురి కాలనీలో విశ్వబ్రహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మెద్దగౌని లక్ష్మీప్రసన్న రాంమోహన్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో ఆమెను శాలువతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు గీత, నాయకులు గంగాధర్, విష్ణు, సురేందర్ చారి, వెంకటచారి, మల్లిఖార్జున్, శ్రీనివాసచారి, భీమాచారి, మధుచారి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరలు (కిలో...రూపాయల్లో...) టమోటా 11. వంకాయ 18, బెండ 32, పచ్చిమిర్చి 50, కాకర 35, బీర 48, కాలిఫ్లవర్ 23, క్యాబేజీ 17, క్యారెట్ 28. దొండ 23, ఆలు 21, ఉల్లి 14, గోకర 45, దోస 17, సొర 09, పొట్ల 15, అరటి 09, చిక్కుడు 55, అర్వి 28, మునగ 35, చిలగడదుంప 50, బీట్‌రూట్ 21, కీర 18, ఫ్రెంచ్ బీన్స్ 75, కాప్సికమ్ 40. ఈ ధరలు సోమవారం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

4 నుంచి సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

వనస్థలిపురం: వనస్థలిపురం ఎన్జీఓస్ కాలనీలోని శ్రీ గణేశ్ దేవాలయంలో మే 4 నుంచి 14 వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటలకు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి సోమయాజులు తెలిపారు. ఆలయ 25వ వార్షిక బ్రహ్మోత్సవాలను మే 13 నుంచి 18 వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు


నూతన కమిటీ సభ్యులు

మన్సూరాబాద్: నాగోలు డివిజన్, శ్రీనివాసానగర్(విశాలాంధ్ర)కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం కాలనీ కమ్యూనిటీ హాల్‌లో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ తిప్పర్తి యాదయ్య, అధ్యక్షులుగా బి.థామస్ చౌదరి, ఉపాధ్యక్షులుగా సూర్యనారాయణ, వెంకటేశ్వర్‌రావు, సంజీవరావు, ప్రధాన కార్యదర్శిగా జనార్ధన్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా రాంచందర్, ఎస్.రాజా, రవికుమార్, కోశాధికారిగా నరోత్తంరెడ్డి, సాంస్కృతిక కార్యదర్శిగా కల్పన, కార్యవర్గ సభ్యులుగా నర్సింహరాజు, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ రోయల, అశోక్‌రెడ్డి, సోమిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రామోజీరావు, వెంకటేశ్వర్లు, నర్సింహ్మారెడ్డి, మురళీకృష్ణ, సాయికమల్, న్యాయ సలహాదారుడిగా మల్లారెడ్డి ఎన్నికయ్యారు.

నాలా పనులు వేగవంతం చేయాలి


నాలా పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

లింగోజిగూడ: రాబోయే వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నాలా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. డివిజన్ పరిధిలోని సత్యనగర్ కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన ఆదివారం కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి పనుల కారణంగా స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజేష్, కాలనీ వాసులు రమణ, రవికుమార్, మనోహర్, ప్రసాద్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

యోగా, వ్యాయామంతో ఆరోగ్య పరిరక్షణ


బీఆర్‌ఎస్ నాయకులను సన్మానిస్తున్న నిర్వాహకులు

మలక్‌పేట: ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణ కోసం యోగా, వ్యాయామం చేయడం అలవర్చుకోవాలని బీఆర్‌ఎస్ అక్బర్‌బాగ్ డివిజన్ అధ్యక్షుడు మంచికంటి జగన్‌గుప్తా అన్నారు. డివిజన్‌లోని ఫంక్షనల్ 55 జిమ్ 5 వార్షికోత్సవం సందర్భంగా శనివారం రాత్రి నిర్వహించిన ఫిట్‌నెస్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. నిత్యం బీజీగా ఉండే నగరం జీవితంలో ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టంగ్ ఆఫ్ వార్ పోటీల్లో గెలుపొందిన వారిని సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో బీ ఆర్‌ఎస్ సీనియర్ నేతలు మద్ది శ్రీధర్‌రెడ్డి, మోహన్‌రావు, పగిళ్ల నర్సింగ్, నిర్వాహకుడు శివ తదితరులు పాల్గొన్నారు.

మనోస్థైర్యాన్ని నింపేందుకే మన్ కీ బాత్


మన్‌కీ బాత్ ఎపిసోడ్‌ను వీక్షిస్తున్న కార్పొరేటర్ మెద్దు లచ్చిరెడ్డి


మన్‌కీ బాత్‌ను వీక్షిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి తదితరులు

మలక్‌పేట: దేశ ప్రధాని నరేంద్రమోదీ మన్‌కీ బాత్ కార్యక్రమం దేశ ప్రజల్లో మనోస్థైర్యాన్ని నింపుతోందని మూసారంబాగ్ బీజేపీ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి అన్నారు. సలీంనగర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆమె వీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మట్టిలోని మాణిక్యాలు నిజమైన సేవకులని.. వారి కృషిని గుర్తించి దేశానికి పరిచయం చేయడంతో పాటు మన బాధ్యతను తెలియజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి, కోశాధికారి రమేష్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, కొప్పుల దినేష్, సురేందర్,లక్ష్మారెడ్డి, మోహన్, అంబాబాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక తెరల ఏర్పాటు

సైదాబాద్: ప్రధాని మోదీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మన్‌కీ బాత్ 100 ఎపిసోడ్‌ను వీక్షించేందుకు సైదాబాద్, ఐఎస్‌సదన్ డివిజన్‌లలో బీజేపీ నాయకులు ప్రత్యేక తెరలు ఏర్పాటు చేశారు. ఆదివారం సైదాబాద్‌లో బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి లింగాల హరిగౌడ్ పార్టీ శ్రేణులతో కలిసి కార్యక్రమాన్ని వీక్షించారు. ఐఎస్‌సదన్‌లో కార్పొరేటర్ జంగం శ్వేతమధుకర్‌రెడ్డి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులతో కలిసి ఈ కార్యక్రమాన్ని తిలకించారు.

మోదీ హయాంలోనే దేశ ప్రగతి

ఎల్‌బినగర్: భారత దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి దిశలో పరుగులెత్తిస్తున్న ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోదీకే దక్కుతుందని బీఎన్‌రెడ్డి డివిజన్ కార్పొరేటర్ మెద్దు లచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన బిఎన్‌రెడ్డి నగర్‌లో ఏర్పాటు చేసిన మన్‌కీ బాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలతో కలిసి వీక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు విష్ణువర్ధన్‌రావు, శరత్‌కుమార్, శ్రీనివాసశర్మ, మహేందర్‌రెడ్డి, సుధీర్, కామేష్‌మణి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మన్సూరాబాద్‌లో..

మన్సూరాబాద్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ 100వ ఎపిసోడ్ మన్‌కీబాత్ కార్యక్రమాన్ని నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్ జనప్రియకాలనీలోని పార్కులో వీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితిలో ప్రధాని మన్‌కీ బాత్ ప్రత్యక్ష ప్రసారం కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మహిళా నేతలు కొప్పెర శ్యామల, మన్నెం అరుణ, కాలంశెట్టి లయ, రాధిక, సరస్వతి, నాయకులు వినోద్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, రావుల శ్రీనివాస్, ప్రభాకర్, చంద్రశేఖర్, నరేందర్‌సింగ్ పాల్గొన్నారు.


ఐఎస్‌సదన్‌లో..


మన్‌కీబాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న నాగోలు కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్

జేఈఈ మెయిన్స్‌లో ఎస్‌ఆర్ విద్యార్థుల ప్రతిభ

చైతన్యపురి: జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఎస్‌ఆర్ (శ్రీ గాయత్రి) కళాశాల దిల్‌సుఖ్‌నగర్ జోన్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని డైరెక్టర్ ఎ.సంతోష్‌రెడ్డి, డీజీఎం బి.భగవాన్‌రెడ్డి తెలిపారు. ఆల్‌ఇండియా వివిధ కేటగిరిల్లో 100 లోపు ర్యాంకులు ముగ్గురికి, వెయ్యి లోపు ర్యాంకులు 8 మంది సాధించారన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 22వ ర్యాంకు సాధించిన సి.అఖిల, 44వ ర్యాంక్ సాధించిన కార్తీక్, 48వ ర్యాంక్ సాధించిన డి.సాయిధీరజ్, 215 వ ర్యాంక్ సాధించిన ఎండి మొయినుద్దీన్, 497వ ర్యాంక్ సాధించిన కె.శ్రవణ్‌కుమార్, 885, 926వ ర్యాంక్ సాధించిన బి.అంజన్‌కుమార్, మణిశంకర్ లను అభినందించారు.అకడమిక్ డైరెక్టర్ కె.శ్రీనివాస్, దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఇన్‌చార్జి బంగారుబాబు, ఏజీఎంలు జెమ్మి సురేష్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



కేంద్ర ఫిల్మ్ సెన్సార్‌బోర్డు సభ్యుడికి సన్మానం


కృష్ణాదిశేషును సత్కరిస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా

మన్సూరాబాద్: ప్రముఖ వాస్తు నిపుణులు, సంఘం సేవకులు, కేంద్ర ఫిల్మ్ సెన్సార్‌బోర్డు సభ్యుడిగా నియమితులైన పి.కృష్ణాదిశేషు ఆత్మీయ అభినందన కార్యక్రమాన్ని మన్సూరాబాద్ చింతలకుంటలోని సుబ్బయ్యగారి హోటల్‌లో శనివారం రాత్రి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా, రాష్ట్ర పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, జాల సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణాదిశేషుకు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సురేందర్, సత్యవోలు రాంబాబు, విజయరంగ, యాదయ్యగౌడ్, యానాల ప్రభాకర్‌రెడ్డి, గుండాల గోవర్ధన్ ప్రజాపతి, తడకమల్ల విజయ్‌కుమార్, శివ విజయభాస్కర్, వేముల జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి



ర్యాలీలో పాల్గొన్న సామ రంగారెడ్డి, శ్రీనివాసమూర్తి, డా.అప్పారావు తదితరులు

వనస్థలిపురం: పిల్లలు చెడు వ్యసనాలు, డ్రగ్స్ బారిన పడకుండా తల్లిదండ్రులు కనిపెట్టుకుని ఉండాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా (అర్బన్) అధ్యక్షులు సామ రంగారెడ్డి అన్నారు. ఇండియా అగెనెస్ట్ డ్రగ్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వనస్థలిపురం రైతుబజార్ కూడలి నుంచి కాంప్లెక్స్ వరకు నిర్వహించిన మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన ర్యాలీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో పెద్ద సవాల్‌గా మారుతున్న డ్రగ్స్ నియంత్రణకు సమష్టి కృషి చేయాలన్నారు. ఈ విషయంలో పోలీసులకు సహకరించాలని సూచించారు. జేఏసీ కన్వీనర్ శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు డా.సిరిపురపు అప్పారావు, నాయకులు జే.శ్రీనివాస్‌రెడ్డి, నూతి శ్రీనివాస్, క్రాంతి గౌడ్, సురేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

దేశాన్ని విశ్వగురువుగా నిలిపిన ఘనత మోదీదే


మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ తదితరులు

చైతన్యపురి: అన్ని వర్గాల ప్రజలను చైతన్యం చేసి భారతదేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టిన ఘనత నరేంద్రమోదీకే దక్కుతుందని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ అన్నారు. రంగారెడ్డి జిల్లా, బీజేపీ అధ్యక్షుడు సామరంగారెడ్డి ఆధ్వర్యంలో చైతన్యపురి భాగ్యశ్రీ ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెరపై మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా ప్రపంచంలోనే సాంకేతిక ఇబ్బందులు లేకుండా 100 ఎపిసోడ్‌లతో నేరుగా దేశ ప్రజలతో ముఖాముఖిగా సంభాషించటం, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆలె భాస్కర్, కార్పొరేటర్ పవన్ కుమార్, నాయకులు దాసరి మల్లేశం, రాంరెడ్డి, చింతల సురేందర్‌యాదవ్, మొగుళ్లపల్లి ఉపేందర్ గుప్తా, దాసరి జయప్రకాష్, ఆనంద్‌కుమార్, వివేకానందరెడ్డి, రాంరెడ్డి, ఓంకార్, సందీప్, సాయిరెడ్డి, ఉమర్, కొండూరు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఈ మలుపు.. ప్రమాదాలకు పిలుపు



పహాడీషరీఫ్: ఆర్‌సీఐ రహదారిలోని మూల మలుపు ప్రమాదాలకు నిలయంగా మారింది. ఏరో సిటీ, సుల్తాన్‌పూర్ పెట్రోల్ పంప్ మధ్యలో ఉన్న ఈ ప్రధాన మూల మలుపుతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. నూతనంగా బీటీ రోడ్డు వేయడంతో జిల్లాల నుంచి నగరానికి వెళ్లే వాహనదారులంతా ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారు. నిత్యం వేల సంఖ్యలో వాయు వేగంతో వెళుతున్న వాహనదారులు ఈ మూల మలుపు వద్దకు చేరుకోగానే ప్రమాదాల బారిన పడుతున్నాయి. ముఖ్యంగా ఈ రూట్‌లో కొత్తగా వచ్చే వాహనదారులు అకస్మాత్తుగా వచ్చే మలుపును గమనించలేని పరిస్థితి నెలకొంటుంది. సమస్యను దృష్టిలో ఉంచుకొని ఈ మలుపు వద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

ఘనంగా శ్రీ కన్యకాపరమేశ్వరి జయంతి


వాసవీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం,


హాజరైన భక్తులు,


ఉప్పల శ్రీనివాస్ గుప్తా దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురంలో శ్రీవాసవీ మాత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం వాసవీ కాలనీ ఆధ్యాత్మిక కేంద్రంలో కాలనీ సంక్షేమ సంఘం, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో జయంతి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మ్యాడం మదన్‌మోహన్ గుప్తా, చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంపాపేట్‌లో...

చంపాపేట: శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలను ఆదివారం చంపాపేటలోని బీవీబి థామం వివాహ మందిరంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మధుసూదన్‌రెడ్డిని ఉత్సవ నిర్వాహకులు శాలువలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సాయిరాం, గీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

వనస్థలిపురం: ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వనస్థలిపురం ద్వారకామయినగర్‌లో శ్రీ వాసవీ మాత జయంతి ఉత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, సంఘం అధ్యక్షులు ఏ.బాలకృష్ణ, ఉపాధ్యక్షులు ఎం.మురళి, ఏ.శ్రీధర్, సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఎస్.శ్రీశైలం, గణేష్‌కుమార్, వెంకటేశ్వర్లు, జగన్నాథ్ పాల్గొన్నారు.

లింగోజి గూడలో..

లింగోజిగూడ: వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం లింగోజిగూడ డివిజన్ పరిధిలోని పటేల్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం కుంకుమార్చన, మంగళహారతి నిర్వహించారు. అనంతరం అమ్మవారి చీర, రాగి చెంబులను వేలంపాట నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, నాగబండి రాములు గుప్తా, అనంత రవి, ఆకుల నమాకాంత్, లింగేష్ గుప్తా, బిల్లకంటి కిరణ్ కుమార్, నారాయణ పాల్గొన్నారు.


మధుసూదన్‌రెడ్డి సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు


పూజలు నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు